www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 18 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :22 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## 60 కోట్లు దాటిన ఓటీటీ యూజర్లు

దేశంలో ఓటీటీ యూజర్ల సంఖ్య అత్యంత వేగంగా పెరుగుతోంది. తాజాగా మీడియా కన్సల్టింగ్ సంస్థ ఆర్మ్యాక్స్ ఓటీటీ ఆడియన్స్ రిపోర్ట్–2025 ప్రకారం, దేశంలో ఓవర్–ది–టాప్(ఓటీటీ) వీడియో ప్రేక్షకుల సంఖ్య 60.12 కోట్లకు పెరిగింది.ఇది దేశ జనాభాలో 41.1 శాతానికి సమానం. గతేడాది కంటే 10 శాతం అధికం. అంతేకాకుండా 14.82 కోట్ల మంది వినియోగదారులు యాక్టివ్ పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌లను కొనసాగిస్తున్నారు. టీవీలలో ఓటీటీలను వాడుతున్న వారి సంఖ్య 12.92 కోట్ల మంది ఉండగా, గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య 87 శాతం పెరిగింది. ముఖ్యంగా ఈ ఏడాది టీవీలలో ఓటీటీలకు కనెక్ట్ అయిన వారి సంఖ్య అత్యంత వేగంగా పెరిగింది.

# సాయుధ పోరాటంతో విజయం



- ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పది
- తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినం
- బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులు
- నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నాం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్

సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమరులు చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణది అని ప్రశంసించారు. గన్‌పార్క్‌లో అమరవీరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పిస్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, - మిగతా3లో



## కనురెప్పపాటులో పాక్‌ను మన సైనికులు మోకాళ్లపై కూర్చోబెట్టారు

- నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోదీ
- "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు
- సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు
- దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది
- దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం"
- దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారు.



## చొరబాటుదారులను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీలు

- చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోంది
- దేశ ఓటర్లను విశ్వసించడం లేదు
- హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది
- ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోంది"
- కేంద్ర మంత్రి అమిత్ షా




## ఈవీఎంలపై ఈసీ కీలక నిర్ణయం

- బిహార్ ఎన్నికల నుంచి ఈసీ కొత్త నిబంధనలు అమలు
- ఈవీఎంలపై గుర్తులతో పాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఏర్పాటు
- ఈవీఎంపై 20 ఎంఎం సైజులో అభ్యర్థి కలర్ ఫోటోతో పాటు 40 ఎంఎం సైజులో పార్టీ సింబల్

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ



- కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం
- మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం
- కేసీఆర్ సీఎం అయ్యేదాకా తెలంగాణ రైతులు కన్నీళ్లనే తప్ప సాగునీళ్లను చూడలేరు : కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు - మిగతా3లో

# బలపడుతున్న రూపాయి

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు పునఃప్రారంభం కానుండటంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం
- రూపాయి బుధవారం ట్రేడింగ్‌లో భారీ లాభాలు నమోదు
- అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని వస్తున్న వార్తలతో డాలర్ ప్రపంచవ్యాప్తంగా ఒత్తిడికి గురైంది.






## జీఎస్టీ సంస్కరణలతో ప్రజల చేతుల్లో డబ్బు పెరుగనుంది

- జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయి
- అనేక రంగాల్లో ఇప్పటికే జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి
- పన్ను శ్లాబ్‌లను నాలుగు నుంచి రెండుకు తగ్గించాం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం

- దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలి
- 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే లక్ష్యం
- రాష్ట్రంలో విద్యా విధానం ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం
- అంతర్జాతీయస్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదు
- విద్యలో ప్రభుత్వ పాత్ర చాలా మేర తగ్గిపోతుంది



హైదరాబాద్

అంతర్జాతీయస్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదన్న సీఎం73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే లక్ష్యం. నూతన విద్యా విధానంపై నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి. దేశ విద్యా విధానాన్ని మార్చేలా ఆదర్శంగా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యా విధానం ప్రక్షాళన చేయాలని నిర్ణయించామని, దీంతో పేదరిక నిర్మూలన జరగాలని ఆయన వెల్లడించారు. నూతన విద్యా విధానంపై సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయస్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని, విద్యలో ప్రభుత్వ పాత్ర చాలా మేర తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ఒక్కటే మార్గం: ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారని, వారిలో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖకు బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు కేటాయిస్తే ఏకంగా 98 శాతం నిధులు ఫ్యాకల్టీ జీతాలకే పోతున్నాయని అన్నారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమన్న సీఎం విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయమని - మిగతా3లో

# పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి లేదు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది
- తెలంగాణ ప్రజా పాలన పేరుతో ఉత్సవాలు నిర్వహించడం సరికాదు
- దానికంటే తెలంగాణ ప్రజా వంచక పాలన దినోత్సవం పేరుతో కార్యక్రమాలు నిర్వహించుకుంటే మంచిది



# నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్బంగా జనగామ జిల్లా కేంద్రం లో గల గాయత్రీ గార్డెన్స్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది





**సామాన్యుడి అస్త్రం జనగామ :** నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రం లో గల గాయత్రీ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యం లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో దాదాపు 80 యూనిట్లు రక్తం సేకరించి సంబంధిత బ్లడ్ బ్యాంక్ కి అందివ్వడం జరిగింది అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా అనుకున్న సంఖ్యకి ఎక్కువగా రక్త అందించిన ప్రతి బిజెపి కార్యకర్తకి కృతజ్ఞతలు తెలిపారు మోడీ సారద్యం లో భారత దేశం ప్రపంచం లోనే గొప్ప దేశం గా ఎదిగింది అన్నారు ప్రపంచ జీడీపీ లో మన దేశం 3 స్థానం కి చేరువలో ఉంది అన్నారు మోడీ పాలనలో భారతదేశం పరాజిత దేశం కాదు పరాక్రమ దేశం గా పూర్వ వైభవం తో ముందుకు పోతుంది అన్నారు కాంగ్రెస్ పాలన లో పాకిస్తాన్ కి బయపడిన మనం నేడు మోడీ పాలనలో అమెరికా నిర్ణయాలు కూడా వ్యతిరేకించే స్థాయిలో ఉంది అన్నారు మోడీ లాంటి గొప్ప పాలన దక్షత కలిగిన కారణజన్మడి ని మనం కండ్ల తో చూడటం మన అదృష్టం అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ , బిజెపి రాష్ట్ర నాయకులు శశిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలు, తోకల ఉమారాణి , ఐలోని అంజి రెడ్డి భాగాల నవీన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, దండ్యాల లక్ష్మారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు శివరాజ్ యాదవ్, కొంతం శ్రీనివాస్, పెద్దోజు జగదీష్ జిల్లా కార్యదర్శిలు,చౌదరి పల్లి సతీష్, రవి రాజు, వల్లాల వెంకటేష్, డి సంపత్ మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్ సట్ల వెంకటరమణ కె సంపత్ కోరుకొప్పుల నగేష్ ,పుప్పాల వేణు యాదగిరి రమేష్, బీజేవైఎం నాయకులు ఈర్ల నవీన్, శివకృష్ణ, అమరేందర్, తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సమగ్రతకు మార్గదర్శనం

**భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక తెలంగాణ రాష్ట్రం**
**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం ఈ సెప్టెంబర్ 17 నేటికి 78 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా గజ్వేల్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఈరోజు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మరియు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండా వందన సమర్పణ అనంతరం మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ఒక ప్రత్యేమైన రోజు అని చరిత్రలోనే ఒక సుధీనం అన్నారు. నాడు దేశానికి 1947 ఆగస్టులో 15 స్వాతంత్రం సిద్దిస్తే కానీ మన తెలంగాణ రాష్ట్రనికి సెప్టెంబర్ 17 రోజున భారతదేశంలో విలీనం అయిందని దానికి గుర్తుగా నేడు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. అనేక వీరోచిత పోరాటాల ఫలితంగా తెలంగాణ లోని హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని వారు ఇచ్చిన పోరాటాల కృషి ఆధారంగానే నేడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మళ్ళీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రముగా ఆవిర్భావం జరిగిందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక అని యావత్ భారతదేశానికి చాటి చెప్పేందుకే జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్నామని అని తెలిపారు. నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గత పదేండ్లలో రాష్ట్రం అన్ని రంగాలలో భారతాదేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రన్నీ నిలిపారాని అన్నారు. సంక్షేమం , అభివృద్ధి, సహాయం, ఒక ప్రత్యేక విధానంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయని , ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రజల నైతిక అభివృద్ధి ద్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పాలన సాగిందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల ద్వారా ప్రజలు నైరాశ్యంలో ఉన్నారన్నారు. కాంగ్రెసు పార్టీ ప్రజాపాలన పేరుతో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఆటకెక్కయాని తెలిపారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రం నేడు మళ్ళీ వెనుకకు నెట్టేయబడుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలేని ఈ ప్రభుత్వన్నీ రైతాంగ పోరాటం మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పటుకు ఇచ్చిన ఉద్యమ స్పూర్తితో మరో



పోరాటానికి సిద్ధం అవుతాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడేం కృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటిసి పంగ మల్లేశం, ఆకుల దేవేందర్, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి,కౌన్సిలర్లు, గోపాల్ రెడ్డి, దుర్గ ప్రసాద్, కనకయ్య, చందు, బాలమని, మల్లేశం, నేతలు రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, బిరప్ప, ఉమర్, హనుమంత రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నిజామోద్దీన్, వెంకటేష్, శ్రీనివాస్, అసిఫ్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా పోరాటం ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం

**తెలంగాణ సాయుధ పోరాటం దోపిడీ వ్యతిరేక వర్గ పోరాటం**
**సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య**




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సిపిఎం పార్టీ గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా 1946 నుండి 1951 వరకు సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణ ప్రాంతంలో నిర్వహించడం జరిగిందని అన్నారు నీ బాంచన్ దోర కాళ్ళు మొక్కుతా అన్న సాధారణ ప్రజలు తుపాకులు ఎక్కిపెట్టి, గుత్పలు, గొడ్డళ్లు, కొడవళ్ళు, కారంపొడితో స్త్రీ పురుషులు భేదం లేకుండా ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 3000 గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూములను పంచి, గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేశయని, 4000 మంది సాయుధ పోరాటంలో అమరులయ్యారని అన్నారు. జనగామ తాలుకలో విష్ణురు రామచంద్రారెడ్డి 1,50,000 ఎకరాల భూములు, సూర్యాపేటలో జెన్నా ప్రతాపరెడ్డి లక్ష ఎకరాల భూములు కలిగి ఉన్నాడని అన్నారు ఖమ్మం తాలూకాలో 1 లక్ష ఎకరాల దొర కలిగి ఉన్నాడని, వారి భూమిలో ప్రజలందరూ వెట్టిచాకిరి చేస్తూ ఇతర వృత్తి వాళ్ళు ఉత్తి పనులు ఉచితంగా చేస్తూ, మహిళని సైతం దొర బిడ్డలతో పాటు అత్తవారిండ్లకు పంపే వారిని అన్నారు వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేశారని అన్నారు తెలంగాణలో నైజాం మీరు ఉస్మాన్ అలీ ఖాన్ మద్దతుగా గ్రామాలలో పటేల్ పట్వారిలు అండగా ఉంటూ ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడడం జరిగిందని అన్నారు. ప్రభువు ముస్లిం అయినా షేక్ బందగి, మద్దుమ్ మొయినుద్దీన్, సోయబుల్లాఖాన్ లాంటి ముస్లిం ఉద్యమకారులు, గ్రామాల్లో పేడించిన విష్ణు రామచంద్రారెడ్డి కి జెన్న ప్రతాపరెడ్డికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా భీమ్ రెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం, పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల కమలాదేవి ఆరుట్ల రామచంద్రారెడ్డి అనేకమంది వీరులు తమ జీవితాలను త్యాగం చేస్తూ ప్రజల కోసం అంకితం చేశారని అన్నారు, కడివెండిలో దొడ్డి కొమరయ్యను ఊరిగింపు చేస్తుండగా కాల్స్ చంపడం జరిగిందని, చాకలి ఐలమ్మ తన వరి ధాన్యాన్ని ఇంటికి చేర్చడం కోసం సంఘం నాయకత్వంలో ఉద్యమం నిర్వహించి కాపాడుతుందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభ పేరుతో గ్రామ గ్రామాన సభలు నిర్వహిస్తూ ప్రజలు చైతన్యం చేసిందని అన్నారు. దానికి నాయకత్వం వహించింది ఎర్రజెండా కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని వ్యక్తులు, తెలంగాణ పోరాటానికి, స్వాతంత్ర పోరాటానికి సంబంధం లేని వ్యక్తులు వాస్తవాలు తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటం కులమత పోరాటం కాదని వర్గ పోరాటం మాత్రమేనని అన్నారు. ఎర్రజెండా పోరాట ఫలితంగా భారతదేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సందీటి

## తలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో

పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన తలకొండపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్



**సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి :** 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం పెరుమండ్ల రమేష్ గ్రామ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య,అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవిడ్, నరసింహారెడ్డి,పుట్ట పండు, మీసేవ మల్లేష్ శేఖర్, రాజేష్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా బీర్ల ఐలయ్య ను కలిసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్



**సామాన్యుడి అస్త్రం జనగామ:** జర్నలిస్టుల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తా ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ను తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు భూష రమేష్ యాదవ్, ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం ఇచ్చి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు కలసి బిర్లా ఐలయ్యకు, యూనియన్ జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలో టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, కోశాధికారి నవీన్ చారి, కార్యదర్శులు, అఫ్రోజ్, సాంబయ్య చారి, నూనె ముంతల పరశురాములు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

మర్కూక్ మండల్
పాములపర్తి గ్రామ లో
ముఖ్యమంతి సహాయ నిధి చెక్కు అందచేసిన తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు నిరుపేదలకు సాయంగా పేదలకు వరం అని రాష్ట కాంగ్రెస్ ప్రభుత్వం పెద ప్రజలకు ఎల్లవేళలా ఆదుకుంటుందని తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి అన్నారు బుధవారం రోజు చేర్యాల భాగ్య బాలరాజ్ గౌడ్ కి మరియు చిన్నబోయిని రాములు కి చెక్కు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ ,కొండపోచమ్మ డైరెక్టర్ మంగి కిషన్ పద్మ నర్సింలు,గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్,స్వామి.శ్రీకాంత్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డీ



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** మర్కూక్ మండల్ పాములపర్తి గ్రామంలో గోడల వరకు పూర్తి అయిన ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి కంప్లీట్ అయిన ప్రతి ఒకరికి బిల్స్ తొందరగా వచ్చేలా చూడాలి అని కి కోరడం జరిగింది పది సమత్సరాలు బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి కూడా నిరుపేదలను పట్టించుకోకుండా కమిషన్ల కోసం పాలన సాగించిన కెసిఆర్ ప్రభుత్వనికి సరైన గుణపాఠం చెప్పిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నిరుపేదప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తు ప్రతి ఇంటికి ఐదులక్షలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డీ కీ దక్కుతుంది ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్, మేడం ,గ్రామ కార్యదర్శి ప్రవీణ్ ,కొండపోచమ్మ డైరెక్టర్ కిషన్,పద్మ నర్సింలు ,లక్ష్మణ్,స్వామి తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థులే పాఠశాలకు తరగని నిధి,

**అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం.షేక్**




**సామాన్యుడి అస్త్రం ధర్మారం:** పూర్వ విద్యార్థులే పాఠశాలకు తరగని నిధి అనీ, పూర్వ విద్యార్థులు పాఠశాల వసతుల కల్పనలో తమవంతుగా సహకారం అందించటం అభినందించదగ్గ విషయం అని ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున ఇదే పాఠశాలలో 1995 నుండి 2000 సంవత్సరాల్లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాలలోని 95 మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన టై, బెల్ట్స్, ఐడెంటిటీ కార్డులు జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ఎం. షేక్, మండల విద్యాధికారి ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఫార్మాటివ్ అస్సెస్మెంట్ టెస్ట్ లో ప్రతీ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు నేమ్ బ్యాడ్జిలను అందించారు.ఈ సందర్భంగా షేక్ మాట్లాడుతూ బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలను మరవకుండా పాఠశాల పై ప్రేమతో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు టై,బెల్ట్స్, ఐడెంటిటీ కార్డులు బహుమతిగా అందించటం అభినందనీయమన్నారు. ఇలాగే పూర్వ విద్యార్థులు ముందుకువచ్చి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మరింత శ్రమించి పాఠశాలను ఎఫ్. ఎల్. ఎన్ చాంపియన్ పాఠశాలగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయురాలు సరిత, ఏ ఏ పి సి చైర్ పర్సన్ ఏలేటి పద్మ,మాజీ సర్పంచ్ బద్దం సుజాత, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద, చెక్కపల్లి అరుణ, పూసాల స్రవంతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,తల్లిదండ్రులు జిల్లెల సతీష్, ఎదుల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ సాధనలో సింగరేణి కీలకం

**జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** పూర్వీకుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడంలో సింగరేణి సంస్థకు కీలక పాత్ర ఉందని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. బుధవారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

**జాతీయ పతాకావిష్కరణ**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం మితవాదులు, అతి వాదులు, సబ్బండ వర్గాలు త్యాగాలు చేశారని, నిజాం పాలన నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రాంత ప్రజలు ఎన్నో పోరాటాలు సాగించారని గుర్తుచేశారు. ఆ త్యాగాలే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాదిగా నిలిచాయని అన్నారు.

**సింగరేణీయుల బాధ్యత**

త్యాగాల స్ఫూర్తితో తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడం మన అందరి బాధ్యత, సింగరేణీయులుగా మనకు అప్పగించిన విధులు, బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తే రాష్ట్ర అభివృద్ధికి, దేశ పురోగతికి తోడ్పడినట్లవుతుంది. సింగరేణి బంగారమైతేనే తెలంగాణ బంగారం అవుతుంది అని జీఎం దుర్గం రామచందర్ స్పష్టం చేశారు.

**సమిష్టి కృషి అవసరం**

సింగరేణి అభివృద్ధి కోసం ఉద్యోగులు, అధికారులు, సంఘ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంపు, పర్యావరణ పరిరక్షణ, భద్రతా చర్యలు వంటి అంశాలలో ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేస్తే సింగరేణి మరింత స్థిరంగా ఎదుగుతుందని జిఎం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ మదన్ నాయక్, డిటిఎం (ఎఫ్ఏ) శ్రీమతి ఎం. అనురాధా, డిజిఎం (సివిల్) శివ ప్రసాద్, డివైఎస్ఈ (సివిల్)









డివిఎస్ఎన్. ప్రవీణ్, ఏరియా రక్షణ అధికారి కే శ్రీనివాస్, సర్వే అధికారి దయాకర్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్, పీఏ టు జిఎం ఆర్. రాంబాబు, అసిస్టెంట్ స్పోర్ట్స్ సుపర్వైజర్ జూన్ వెస్లీ, ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో "స్వచ్ఛతా హీ సేవ" స్పెషల్ క్యాంపెయిన్ ఘనంగా ప్రారంభం

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి 02 అక్టోబర్, 2025 వరకు నిర్వహించే "స్వచ్ఛతా హి సేవ" ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం మణుగూరు ఏరియాలో ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పివి కాలనీ ఎంసి క్వార్టర్స్ నందు మణుగూరు ఏరియా జెనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ క్యాంపెయిన్కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామాదాదర్ మాట్లాడుతూ.. "సింగరేణి ఎల్లప్పుడూ సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉంటుంది. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్యం కోసం చేపడుతున్న ఈ ప్రత్యేక డ్రైవ్లో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలి. మన ఇళ్ళు, ఆఫీసులు, గనులు మాత్రమే కాదు మన గ్రామాలు, పట్టణాలు కూడా పరిశుభ్రంగా ఉండాలి. అదే నిజమైన అభివృద్ధి" అని ఆయన అన్నారు. "స్వచ్ఛత అంటే కేవలం శుభ్రత మాత్రమే కాదు, అది ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు, సమాజ అభివృద్ధికి పునాది. ప్రతి ఒక్కరూ ఈ స్వచ్ఛ భారత్ యజ్ఞంలో భాగస్వామ్యం కావాలి. చెత్త పారవేయడంలో జాగ్రత్తలు పాటించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా మన భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలము' అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుర్తింపు మరియు ప్రాతినిధ్య కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ కార్యక్రమాలు ఉద్యోగుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని, స్వచ్ఛత ద్వారా వ్యాధులను నివారించవచ్చని, సింగరేణి తీసుకుంటున్న ఈ ముందడుగు అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో సెప్టెంబర్ 17 నుండి 02 అక్టోబర్, 2025 వరకు నిర్వహించే సన్నాహక దశలో అవసరమైన క్లీనింగ్ చేసి భద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం సెప్టెంబర్ 17 నుండి 02 అక్టోబర్ 2025 వరకు పని ప్రదేశాలలో, నివాస స్థలాలో పరిసరాలలో పరిశుభ్రత పనులను చిత్తశుద్ధితో పూర్తి చేయడం. అనంతరం క్లీనింగ్ ముందు మరియు తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ లను కోల్ మినిస్ట్రీ సైట్ నందు భద్రపరచాలని, తదుపరి జియం కార్యాలయ సిబ్బంది తో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ ను చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్,







ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ మదన్ నాయక్, డి ఎం (సివిల్) శివ ప్రసాద్, డివైఎస్ఈ (సివిల్) డివిఎస్ఎన్. ప్రవీణ్, ఏరియా రక్షణ అధికారి కే శ్రీనివాస్, సర్వే అధికారి దయాకర్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా దశదినకర్మకు విరాళం అందించిన బిజెపి నాయకులు

**సామాన్యుడు అస్త్రం :** జూలూరుపాడులో ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా సేవలో భాగంగా జూలూరుపాడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కంచిపోగు వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. వారి కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీషు, జిల్లా నాయకులు నున్న రమేష్ అందజేసినారు, ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు అనారోగ్యంతో కానీ ప్రమాదంతో గాని మరణించినప్పుడు వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలి అని కోరినారు . మన ప్రధానమంత్రి పేద ప్రజల కోసం ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం కింద కేవలం సంవత్సరానికి 20 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా వస్తున్నది, మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద సంవత్సరానికి 432 రూపాయలు చెల్లిస్తే అనారోగ్యంతో మరణిస్తే రెండు లక్షల రూపాయలు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం పేద. సెప్టెంబర్ 17 తెలంగాణ



విమోచన దినోత్సవం మరియు ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని చిలుకూరి రమేష్ అన్నారు.

## సబ్బుబిళ్ళ మీద మోదీ చిత్రం వేసిన రామకోటి రామరాజు

**హిందూ ధర్మాన్ని నలుదిశల విశ్వవ్యాప్తం చేసిన వ్యక్తి**

**భారతదేశ గౌరవాన్ని అన్ని దేశాల్లో విస్తరింపజేసిన వ్యక్తి**






**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** భారత ప్రధాని 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సబ్బుబిళ్ళ మీద మోదీ చిత్రాన్ని చిత్రించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భారతీయ హిందూ ధర్మాన్ని నలుదిశల విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడన్నాడు. భారతదేశ గౌరవాన్ని అన్ని దేశాల్లో విస్తరింపజేసిన ఒకే ఒక ప్రధాని మోదీ గారే అన్నారు. ఇన్ని రోజులు ప్రధానిగా ఉండి ఒక్కరోజు కూడా సెలవు తీసికొని ప్రధాని మన నరేంద్రమోదీనే అన్నారు. ప్రతిరోజు ప్రతి గంట ప్రజల కోసం పనిచేసి కారణజన్ముడు గా నిలిచారన్నారు.

## అమరేశ్వర స్వామి సేవలో కొలుముల దామోదర్ యాదవ్ (కెనడా) డబల్ సోలార్ సిసి కెమెరాలు పంపిన



**సామాన్యుడి అస్త్రం ధర్మారం:** ధర్మారం మండల, మేడారం గ్రామంలో ఇటీవల అమరేశ్వరస్వామి ఆలయంలో దొంగలు హుండీని దొంగలించిగ అట్టి విషయాన్ని ఆలయా చేర్మెన్ ఆవుల రాజేశం చరవాణి ద్వారా విషయాన్ని వివరించగా వెంటనే స్పందించి డబల్ సోలార్ సిసి కెమెరాలు పంపగా అట్టి సోలార్ డబల్ కెమెరాలను, ఆలయం లో ఆలయా కమిటీ అధ్యక్షులు రాజేశం మరియు కమిటీ సభ్యులకు అందజేసిన ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, అనంతరం కెమెరాలు బిగించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమరేశ్వర ఆలయ చైర్మన్ ఆవుల రాజేశం యాదవ్,గౌరవ అధ్యక్షులు ఉత్తం రాజయ్య,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దేవి కొమరేష్, స్కూల్ మాజీ చైర్మన్ ఐరి పెల్లి శ్రీనివాస్,ఆలయ కోశాధికారి విర్ పాల్, శరత్,పంజాల శ్రీనివాస్, ఎలక్ట్రిషన్ కన్నా అనిల్ కుమార్, ఎలక్ట్రిషన్ కొమ్మ లచ్చన్న, సంధినేని సంతోష్, వెలిశాల సుశాంత్, అడగగానే సిసి కెమెరాలు పంపించినందుకు అమరేశ్వర స్వామి దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు కొలుముల దామోదర్ యాదవ్ కు స్వామి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరుకుంటూ ధన్యవాదములు తెలిపారు

## మన ఊరు- మన బాధ్యత.

**శనిగరం గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా "డిఎస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్**

**రాత్రి వేళలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్**






**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కమలాపూర్:** ఈరోజు ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలకి సంబంధించిన శనిగరం గ్రామంలో నెలకొన్న కొన్ని సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో చాలాకాలంగా వీధి దీపాలు లేక రాత్రి వేళ లో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దానిని దృష్టిలో పెట్టుకొని ఇవాళ డీఎస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ ఫౌండర్ దూడ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో ఈరోజు శనిగరం గ్రామపంచాయతీకి ట200 ఎల్ఈడి బల్బులు, 40 హొల్డర్లు, 60 మీటర్ల కరెంటు వైరు మొదలైనవి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవళిక గారు, వరికోలు వెంకటరాజ్యం, దేశిని శ్రీనివాస్, నిగ్గుల లింగయ్య, గూడూరు శ్రీనివాస్, మరియు ఫౌండేషన్ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది..

## కమలాపూర్ మండలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన నియమకాలు

**మండల ఉపాధ్యక్షుడిగా బచ్చల శ్రీకాంత్**

**ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ సాధన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు బచ్చల శ్రీకాంత్ ని కమలాపూర్ మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఈ కమిటీ ప్రజల కలల నెరవేర్చుటకు మరియు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ నిబంధన ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలు పొందడంలో సహాయపడుటకు కృషి చేస్తుంది . అసూ శక్తి సుశక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబాల సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబంధతగా పనిచేస్తుందని అన్నారు ఈ సందర్భంగా బచ్చల శ్రీకాంత్ కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో. ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితం గా ఉపయోగించుకుంటారని తెలిపారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్. సూరా స్రవంతి రాష్ట్ర అధ్యక్షురాలు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్. సెక్రటరీ కొంగంటి రాజుకుమార్. మండల అధ్యక్షుడు కోవరాజు సాగర్ కి శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఇల్లందకుంట మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు





**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలోని గరుడ చౌరస్తాలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, నిజాం మరియు రజాకార్ల దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, “1947 ఆగస్టు 15న భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినా, తెలంగాణ మాత్రం నిజాం, రజాకార్ల కబంధహస్తాల్లోనే ఉండిపోయింది. ప్రజలు దారుణమైన చిత్రహింసలు అనుభవించారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ‘ఆపరేషన్ పోలో’ ద్వారా నిజాం రాజును లొంగదీసి, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారతదేశంలో విలీనం చేశారు” అన్నారు. అంతేకాకుండా, ఇంతకాలం పాలకులు అధికారికంగా విమోచన దినోత్సవం జరపలేదని, కానీ గత మూడేళ్లుగా బీజేపీ ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహిస్తోందని గుర్తుచేశారు. మోడీ జన్మదిన వేడుకలు రక్తదాన శిబిరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంటలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 75 యూనిట్ల రక్తదానం జరగగా, అనేక మంది యువకులు, కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మోడీపై అభిమానంతో దేశవ్యాప్తంగా ప్రతి మండలంలో రక్తదాన శిబిరాలు జరుగుతున్నాయని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో మండల ప్రభారి బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, సేవా పక్షం కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, కో-కన్వీనర్లు తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎండీ షఫీ, నల్ల లింగారెడ్డి, బొమ్మడి శ్రీధర్ రెడ్డి, రావుల విజయ్ బాబు, మురహరి శంకర్, ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి, ఇంగ్లే రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య, కొక్కుల దేవేందర్, చిట్ల శ్రీనివాస్, రేణుకుంట్ల సంజీవ్, మద్దూరి మల్లేష్, విజయగిరి శ్రీనివాస్, ఏడ్ల తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, జంగం సమ్మయ్య, శ్రీరాముల రమేష్, పుట్ట శ్రీధర్, సురేష్, శానవేనా శ్రీనివాస్, మాదాసు మొగిలి, మోతె స్వామి, మేకల మురళి, దేవేందర్, రామ్ శివ, రాధారపు ఐలయ్య, కోడం భరత్, కోడం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవం



**సామాన్యుడి అస్త్రంఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ, “ఎనిమిదేళ్ల క్రితం నలుగురు ఐదుగురితో ప్రారంభమైన ఉద్యమకారుల ఫోరం, ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బలమైన కమిటీలను ఏర్పాటు చేసుకుంది” అని తెలిపారు. అదేవిధంగా హైదరాబాదులో అమరవీరుల స్థూపం వద్ద టఫ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడమే కాక, కరీంనగర్ నుండి వేములవాడ వరకు పాదయాత్ర కూడా నిర్వహించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ఇప్పటికే 21 నెలలు గడిచినా వాగ్దానాలు అమలు కాలేదని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు: రావుల రాజబాబు (మండల అధ్యక్షుడు), ఆరే రమేష్ రెడ్డి (హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి), రాజీవ్, తాడం దిలీప్, రేణిగుంట్ల రవీందర్, కంకణాల సమ్మిరెడ్డి, రామ్ రాంబాబు, బాపురావు, మల్లేష్, భూమిరెడ్డి తదితర ఉద్యమకారులు.

# తెలంగాణ వియోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జండా ఆవిష్కరణ

**భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిచారు**

**బొల్లిపల్లి తిరుపతిరెడ్డి**
**వర్గల్ శాఖ అధ్యక్షులు**

**పంపరి రమేష్**
**ప్రధాన కార్యదర్శి**

**భారతీయ జనతా పార్టీ**





**సామాన్యుడి అస్త్రం వర్గల్ :** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం మరియు ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు మరియు విశ్వకర్మ జయంతి సందర్భంగా వర్గల్ మండల కేంద్రంలో అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం వేణుగోపాల స్వామి దేవాలయంలో మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది... తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వర్గల్ ఆటో స్టాండ్ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా వర్గల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, ప్రత్యేక అవసరాలకు గల పిల్లల వనరుల కేంద్రం (ఫిసికల్ అండ్ మెంటాల్లి డిస్సబ్లెడ్ చిల్డ్రన్ కేరింగ్ స్కూల్ ) లో మరియు అంగన్వాడీ కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు విశ్వకర్మ జయంతి సందర్భంగా పలువురి విశ్వకర్మలకు సన్మానం చేసి మిఠాయి పంచడం జరిగింది భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా ఆయన చేసిన పనులు ప్రజలు తెలుసుకోవాలి అని, ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా చేసిన గొప్ప మహనీయుడు కావున ప్రతీ ఒక్కరు చైతన్యం కావాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు, మోదీ అభిమానులు, బిజెపి కుటుంబ సభ్యులు హాజరై విజయవంతం చేయడం జరిగింది.

## కనగర్తి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై శాస్త్రవేత్తల సూచనలు



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** కనగర్తి గ్రామంలో ఈ రోజు కె.వి.కే. శాస్త్రవేత్త విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ రైతుల క్షేత్రాలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. గ్రామంలోని సెంటర్లను సందర్శించి, రైతులకు అవసరమైన కషాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కనగర్తి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై శాస్త్రవేత్తల అవగాహన కార్యక్రమం కనగర్తి గ్రామంలో ఈ రోజు కె.వి.కే. శాస్త్రవేత్త విజయ్ సర్, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ సర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ సర్ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, పంటల పెంపకంలో తీసుకోవలసిన పద్ధతులు, జాగ్రత్తలు, సేంద్రీయ పద్ధతుల ప్రయోజనాలు వంటి అంశాలను వివరించారు. తరువాత గ్రామంలో ఏర్పాటు చేసిన సెంటర్లను పరిశీలించి, రైతులందరికీ కషాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా సదుపాయాలు కల్పించాలని సంబంధిత రైతులకు సూచనలు ఇచ్చారు

## మృతి రాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో బుధవారం కొత్తపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాంపెల్లి వెంకటలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితలప్రణవ్ నియోజకవర్గ ఇంచార్జ్ వెంట దేశిని కోటి పొన్నగంటి మల్లయ్య సుంకరి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ పథకాల అనిల్ ప్రవీణ్ దేవరాజ్ తదితరులు ఉన్నారు

## త్వరలో కమలాపూర్ లో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ

**అర్హులైన నిరుపేదలకు ఇండ్లను అందించడానికి సిద్ధంగా ఉన్నాము వొడితల ప్రణవ్**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో త్వరలోనే డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయబోతున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు కమలాపూర్ మండల కేంద్రంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ ఇళ్లను ఆయన సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల మరమ్మతుల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పూర్తి వివరాలు అందజేశామనీ ఆ పనులు జరుగుతున్నాయని అన్నారు.కమలాపూర్ లో 320,గూడూరు గ్రామంలో 50,మర్రిపల్లి గూడెం గ్రామంలో 50 అర్హులైన నిరుపేదలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని,ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా ఒక్కొక్కటిగా హామీలు అమలుపరుస్తూన్నామని,అర్హులైన వారికి అందరికి ఇల్లు ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన మున్నూరు కాపు సంఘ నాయకులు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలం,పగిడేరు గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘ నాయకులు వేలేటి శ్రీనివాస్ సతీమణి శ్రీమతి వేలేటి అరుణ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్నూరు కాపు సంఘ నాయకులు వారి ఇంటికి వెళ్లి శ్రీమతి అరుణని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి వారికి వైద్య ఖర్చులు నిమిత్తం 10,000 /- పదివేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ కార్యదర్శి గాండ్ల సురేష్ మాట్లాడుతు మున్నూరు కాపులు ఐక్యమత్యంతో ముందుకు సాగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మున్నూరు కాపులు ఐకమత్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరుకాపు సంఘ నాయకులు లక్ష్మీశెట్టి ప్రసాద్, సుధా వెంకటేశ్వర్లు, మామిడిపల్లి ప్రసాద్, కోయ హనుమంతరావు, సచ్చు మార్కొండయ్య, బత్తిని రామచందర్, నాగేశ్వరరావు, మిరియాల భాస్కర్, ఊట్కూరి యశ్వంత్, కాళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్



**సామాన్యుడి అస్త్రం వైరా :** వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామం లో ఇటీవల మరణించిన రోకటి సురేష్ గారి దశ దిన కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.....ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మాజీ సోసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం గారు,జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జిడుగు రాఘువ, పాతర్లపాటి వెంకటేశ్వర్లు, చేరుకుమల్లి నవీన్ కుమార్,సోబ్బన్ని లాలయ్య, కంచిపోగు రాజేశేఖర్, చర్ల నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ వందన కార్యక్రమానికి విశేష స్పందన

**. డాక్టర్ ప్రణయ్ రాజ్. వైద్యాధికారి. అహ్మదీ పూర్.**

**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట :** అహ్మదీ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన ప్రధానమంత్రి మాతృ వందన పథకం క్రింద ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం లో భాగంగా ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అహ్మదిపూర్ గ్రామంలో మహిళల కోసం ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈరోజు ప్రధానంగా డాక్టర్ సుమన్. జనరల్ మెడిసిన్. స్పెషలిస్ట్ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలకు బిపి, షుగర్ , నోటి, రొమ్ము, గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, రక్తహీనత పరీక్షలు, టెలి మానస్ సేవలు, సీకల్ సెల్ ఎనీమియా వంటి పరీక్షలను నిర్వహించడం జరిగింది ఇందులో సుమారు 108 మంది గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రణయ్ రాజ్. జనరల్ మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ సుమన్ ఎం. పి. హెచ్ .ఈ. ఓ. సత్యనారాయణ రెడ్డి పీ.హెచ్.ఎన్ . రోజులిన్ హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, ఫార్మసి ఆఫీసర్ రుతు ప్రమీల, నర్సింగ్ ఆఫీసర్ మాధవి స్థానిక ఏఎన్ఎం ప్రభావతి. మరియు ఆశా కార్యకర్తలు అరుణ ,స్వప్న, స్వరూప ,రాణి,



మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ప్రమాదంలో "సిఎస్కె విల్లాస్" జీవనం





**కాలుష్యపు పొగ.. కాలనీకి సెగ..**
**పొమ్మనలేక పొగ పెడుతున్న బింజు సారియా ఐరన్ ఫ్యాక్టరీ..**
**కాలుష్యపు దుమ్ముతో నానా అవస్థలు పడుతున్న కాలనీవాసులు..**
**శ్వాస కోస వ్యాధుల బారిన పడుతున్న పెద్దలు..**
**పొగ బారిపోతున్న నీరు, చెట్లు, ఇండ్లు**
**అవస్థల పాలవుతున్న జనాలు కంపెనీని తరలించాలంటూ ప్రభుత్వానికి వేడుకోలు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** పట్టణానికి చివరిలో ప్రశాంతమైన స్థలం.. చుట్టుపచ్చనైన చెట్లు.. చల్లని అయిన గాలి.. అన్నింటిని చూసి హాయిగా ఉందామనుకున్నారు.. లక్షలు వెచ్చించి ఇల్లు కొనుక్కున్నారు.. తీరా వెళ్ళాక తెలిసింది వాళ్లు వెళ్ళింది ప్రకృతి ఒడిలోకి కాదని.. ఆరోగ్యాలను పాడు చేసే విష కాలుష్యపు నీడలోకని.. షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కె గ్రీన్ విల్లాస్ వెంచర్ ఫేస్ వన్, ఫేస్ టు, ఫేస్ త్రీ వద్ద పరిస్థితి ఇది. ఈ కాలనీ సమీపంలోనే ఉన్న బొబ్బిలి చెరువుకు అత్యంత సమీపంలో ఉన్న బింజూ సారియా స్పాంజ్ ఐరన్ పరిశ్రమ ఈ కాలనీవాసులకు నిద్రలేకుండా చేస్తుంది. ఈ పరిశ్రమ ద్వారా ఉత్పన్నం అవుతున్న కాలుష్యంతో కాలనీలో తాగే నీటిలోన, ఉతికి ఆరేసే బట్టలలోన, ఇళ్లలో, పచ్చని చెట్ల పైన, చివరికి దేవుడికి పూజించేందుకు పెంచుకున్న పూల మొక్కలకు వాటికి పూసిన పూలకు కూడా కాలుష్యం సెగ తప్పడం లేదు. దీనితో ఇళ్లలో తలుపులు వేసుకోవాల్సిన పరిస్థితిని కాలనీవాసులు ఎదుర్కొంటున్నారు. గతంలో సీఎస్కె గ్రీన్ విల్లాస్ నిర్వాహకులు ఇలాంటి సమస్యలు ఏవి చెప్పకుండా ఇళ్లను అంటగట్టారు. తీరా గృహప్రవేశం చేసిన తర్వాత గాని ఇక్కడ ఉన్న పరిశ్రమ అది అందిస్తున్న కాలుష్యం బాధలు జనాలకు తెలిసి రాలేదు. ఇప్పుడు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వీరి పరిస్థితి తయారయింది. ఈ పొగ కారణంగా చిన్నపిల్లలకు పెద్దవాళ్లకు ఊపిరితిత్తుల సమస్యలు, శ్వాస కోస వ్యాధులు వస్తున్నాయి. గాలి ఎటు వీస్తే అటువైపు దూసుకు వచ్చే కాలుష్యం కంటికి నిద్ర లేకుండా నానా అవస్థలు పడుతున్నారు. కాలనీవాసులంతా ముక్తకంఠంతో ఈ పరిశ్రమ పొగ నుంచి మమ్ములను రక్షించండి మహాప్రభు అంటూ వేడుకుంటున్నారు. వెంటనే కంపెనీ మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించి ఈ పరిశ్రమపై చర్యలు తీసుకునేలా చూడాలని వేడుకుంటున్నారు. ఇంటి ఆవరణలో పట్టి ఉంచిన నీళ్లలో కాలుష్యం దుమ్ము పేరుకొని వాటర్ ట్యాంకులలో కాలుష్యం చేరి ప్రజలకు నానా తిప్పలు ఎదురు అవుతున్నాయి.

**రాత్రి పగలు తేడా లేకుండా కాలుష్యం**
**మీనాక్షి, కాలనీవాసి**

ఇక్కడ ఫ్యాక్టరీ మూతపడింది అని చెప్పి మాకు ఇల్లు అమ్మారు. తీరా వచ్చిన నెల రోజులకే పరిశ్రమ మొదలైంది. విపరీతమైన పొగను వదులుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనివల్ల కళ్ళు మసకబారుతున్నాయి. కాళ్లు నలుపెక్కిపోతున్నాయి. అనవసరంగా ఇక్కడ చిక్కుకుపోయామన్న భావన కలుగుతుంది. పాలకులు, అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలి. విపరీతమైన కాలుష్యంతో తమ ఆరోగ్యం దెబ్బతింటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**పదేళ్లుగా ఇదే పరిస్థితి..**
**రంజిత్, కాలనీవాసి**

పదేళ్లుగా ఈ కాలనీలో ఉంటున్నాం.. రోజు ఇదే పరిస్థితి. దీనివల్ల గొంతులో ఇన్ఫెక్షన్ వచ్చి ఆసుపత్రి పాలు కావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇంటి మీద బట్టలు ఆరేస్తే మొత్తం నలుపెక్కి పోతున్నాయి. ఇక్కడ పచ్చదనం చెట్లు చూసి మోసపోయాం. తీరా ఇక్కడికి వచ్చాక అసలు పరిస్థితి అర్థం అయింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులు స్పందించి ఫ్యాక్టరీని మూసివేయాలి. ఈ కాలుష్యం నుంచి రక్షించాలి.

**మొక్కలు నాటితే లాభమేమి..**
**శివరాం, కాలనీవాసి**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం మొక్కలు నాటుతోంది, కాలుష్యం నుంచి రక్షిస్తాం అంటుంది.. కానీ ఇలా పరిశ్రమల పొగ అటు పచ్చని మొక్కలను, ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తుంటే లక్ష్యం ఎలా నెరవేరుతుంది. ఫ్యాక్టరీ నిర్వహణ అత్యంత అధ్వానంగా ఉంది. కాలుష్యం బయటికి రాకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బింజు సారియా పరిశ్రమను వెంటనే ఇక్కడి నుండి ఎత్తివేయాలి.

**పెద్దలు, పిల్లలకు అనారోగ్యం..**
**రామ్మూర్తి, కాలనీవాసి**

ఇక్కడ కాలుష్యం కారణంగా నీళ్లు పూర్తిగా కలుషితమైపోతున్నాయి. నీటిని తాగిన, వాడిన అనారోగ్యం తప్పదు. ముఖ్యంగా చిన్నపిల్లలు దీనివల్ల తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనిమీద పలుమార్లు కాలనీ కౌన్సిలర్ కు, కాలనీ అధ్యక్షుడికి ఫిర్యాదులు కూడా చేశాం. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి. రాత్రి పడుకుని పొద్దున లేచి చూస్తే తాము ఉమ్ము వేసినా కూడా నల్లగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**కడిగిన కొద్దీ నల్లని మురుగు..**
**వెంకట్ రెడ్డి, కాలనీవాసి**

పరిశ్రమ కారణంగా కాలనీ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. నేను ఇక్కడికి వచ్చి 9 నెలలు కావొస్తుంది. పరిశ్రమ నుంచి వస్తున్న కాలుష్యపు దుమ్ము ఇబ్బందులకు గురిచేస్తుంది. ఎంత కడిగినా క్షణాల్లో మళ్ళీ నల్లని దుమ్ము నిండిపోతుంది. నీళ్లలో కూడా దుమ్ము తేలుతుంది. ఈ కంపెనీ నుంచి మమ్ములను రక్షించాలి.

**ముక్కులోకి ,నోట్లోకి మైల..**
**రామ్మూర్తి, కాలనీవాసి**

రాత్రిపూట కిటికీలు తెరిచి పడుకుంటే చాలు తెల్లారే సరికల్లా నోట్లోకి, ముక్కుల్లోకి కాలుష్యపు మైల వెళు తుంది. దీనివల్ల తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నాం. పెద్దవాళ్ళం మా పరిస్థితి ఇలా ఉంటే చిన్నవాళ్ల పరిస్థితి ఏమిటి ఆలోచించండి. ఇకనైనా ఈ ఫ్యాక్టరీని మూసివేసి మాకు విముక్తి కల్పించండి.

**పరిశ్రమను మూసేయాల్సిందే..**
**శ్రీనివాసరెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు**

పరిశ్రమ కాలుష్యం వల్ల మేము పడుతున్న ఇబ్బందులు ఎంత అంతా కాదు.. కాలనీవాసులను మొత్తంగా ఈ పరిశ్రమ పొగ వేధిస్తుంది. రోగాల బారినప్పటికీ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ ఫ్యాక్టరీని వెంటనే మూసివేయాలి. కాలుష్యం నుంచి కాలనీకి విముక్తిని కల్పించాలి. అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి ఇక్కడ పరిస్థితి స్వయంగా వీక్షిస్తే అర్థమవుతుందని ఆవేదన చెందారు. రోజు వస్తున్న ఈ పొగ వల్ల నల్లని దుమ్ము తన ఇళ్లలో పేరుకుపోతుందని కాలుష్యం బారిన సీఎస్కె గ్రీన్ విల్లాస్ ను కాపాడాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. త్వరలోనే బింజు సారియా పరిశ్రమపై పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు..

## త్యాగాలకు ప్రతిరూపం.. అమరవీరుల స్తూపం..

**తెలంగాణ అమరవీరుల స్థూపానికి శంకుస్థాపన**
**హాజరైన ఆచార్య కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**ఉద్యమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** తొలి తెలంగాణ పోరాటంలో అమరవీరుల త్యాగాలు.. మళ్లీ తెలంగాణ ఉద్యమ దశలో పోరాటయోధుల ప్రాణార్పణం.. తెలంగాణ సాధనకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. అలాంటి తెలంగాణ అమరవీరులకు గుర్తుగా ఒక స్థూపాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్యమకారుల కోరిక మొత్తానికి ఫలించింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల పక్కన అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం బుధవారం జరిగింది. ఆచార్య కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గణతంత్ర దినోత్సవం నాటికి ఈ స్థూపం ఏర్పాటు పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజాసంఘాల నాయకులు, ఉద్యమ సంఘాల జేఏసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిసిసేన నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చీటాకోడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో గురుపూజోత్సవం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** గురుశిష్య సంబంధం ఎంతో పవితమైందని, విలువైందని ప్రాథమికోన్నత పాఠశాల చీటాకోడూర్ ప్రధానోపాధ్యాయులు ఆలేటి రాజారెడ్డి అన్నారు చీటాకోడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం జరిగిన గురుపూజోత్సవం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ అనాదిగా భారతీయ సాంస్కృతిక వారసత్వం మనకు విద్య ద్వారానే భావి తరాలకు అందించబడుతున్నదన్నారు. విద్యను పిల్లలకు అందించే గొప్ప కార్యాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు జ్ఞాన స్వరూపునిగా నిత్య విద్యార్థిగా పరిశోధకునిగా విశిష్టతలు మూర్తీభవించిన వ్యక్తి అని, గురువులకు విద్యార్థులు సన్మానం జరుపడం ఈ గురుపూజోత్సవ ప్రత్యేకత అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం సుశీల సుందర్ రాజ్ సింగ్, పానుగంటి రామమూర్తి, జి శ్రీనివాస్, నరసింహులు తో పాటు విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో మెగా రక్తదాన శిబిరం..



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన మన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా గజ్వేల్ పట్టణంలో కొల అభిరామ్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, గజ్వేల్ నియోజకవర్గ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ వెంకట్ రెడ్డీ సందీప్ కుమార్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కమలాకర్ రెడ్డి కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం అధికారులతో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



## గజ్వేల్ బిజెపి కార్యాలయంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు





**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** దేశ విశ్వగురువు ప్రధాని గౌరవనీయులైన భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో నిర్వహించిన బ్లడ్ క్యాంప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించి, అనంతరం రక్తదాన శిబిరం "(బ్లడ్ డొనేషన్ క్యాంపు "( కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అందరికీ ( తెలంగాణ లైబరేషన్ డే ) తెలంగాణ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భారత దేశనీ ప్రపంచం లోనే విశ్వ గురువు గా తీర్చి దిద్దడానికి తన జీవితం అహర్నిశలు కృషి చేస్తున దేశ ప్రియతమా ప్రధాని నరేంద్ర మోదీ గారి 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి దేవుని చల్లని ఆశీస్సులు దీవెనలతో నిండు నూరేళ్ళు ఆయురోగ్యాలతో ఉండాలని గజ్వేల్ లో రక్త దానం చేయడం జరిగింది. దేశం మరియు ప్రజా సేవ లో ఎల్లపుడు ముందువుండాలని మనసార కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# విలీనం రోజున ఇది వీర్లపల్లి విజయం...

**అమరవీరుల స్తూపం అభినందనీయం..**
**స్తూపం శంకుస్థాపన సభలో ప్రొఫెసర్ కోదండరాం..**
**శవాల మీద పునాదులు కట్టారు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**అమరుల ఆశయాలపై భోగభాగ్యాలు అనుభవించారు**
**అంగరంగ వైభవంగా తెలంగాణ అమరవీరుల స్తూపానికి శంకుస్థాపన**
**షాద్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి శ్రీకారం**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** ఈరోజు చాలా మంచి రోజు.. నిజాం రాజును తరిమేసి తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన రోజు.. అలాంటి పవిత్రమైన రోజున తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని షాద్ నగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకర్త ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి అమరవీరుల స్తూపానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నిరంతర పోరాట యోధులని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన నిజాం రాజు తెలంగాణను వీడిపోకపోవడంతో అతనితో యుద్ధం చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాత రెండు దశల్లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసి రెండవ దశలో సాధించుకున్నామని అన్నారు. ఈ రెండు దశల్లో కూడా ఎందరో వీరులు తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. అలాంటి పవిత్రమైన రోజున ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల కోసం స్థూపం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి నడుము కట్టిన వీర్లపల్లి శంకర్ ను, ఉద్యమ సంఘాల జేఏసీ నాయకులను ఆయన అభినందించారు. తెలంగాణ విలీనం కులమతాలకు అతీతంగా జరిగిందని, అన్ని మతాలు కులాల వారు తెలంగాణ కోసం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఆకాంక్షల కోసం జరిగిన ఈ పోరాటాన్ని మతం కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు.

**అమరవీరుల సమాధులపై అధికారపు పునాదులు..**

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అమరవీరుల సమాధులపై అధికారపు పునాదులు కట్టిన గత ప్రభుత్వం కనీసం వారికి ఒక స్తూపాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజమెత్తారు. ఆనాడు ఉద్యమకారులు నడుము కట్టకపోతే తెలంగాణ వచ్చేదే కాదని ఆయన అన్నారు. నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్న తొలి నియోజకవర్గ షాద్ నగర్ అయినందుకు తాను గర్వపడుతున్నానని అన్నారు. ఇకనైనా నాయకులకు జ్ఞానోదయం కలగాలని అన్నారు. అమరవీరుల ఆశయాలపై వారి సమాధులపై భోగభాగ్యాలు గత పాలకులు అనుభవించారని మేము కట్టబోయే స్తూపం వారికి రాజకీయ జ్ఞానోదయం కలిగించాలని ఎమ్మెల్యే అన్నారు. జనవరి 26 నాటికి ఈ స్థూపాన్ని పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘునాయక్, చెంది తిరుపతిరెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, జేఏసీ చైర్మన్ ఏం జనార్ధన్, టి జి శ్రీనివాస్, వైస్ చైర్మన్ టీ కరుణాకర్, తాలూకా కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్ నిర్వహణ కమిటీ సభ్యులు గొర్ల రాము, శ్రీహరి, రామారావు, రఘు, రవి, అర్జున్ కుమార్, కృష్ణయ్య,నర్సింలు,హెల్త్ శ్రీనివాస్, చిన్నంతుల అనంతం, బాదేపల్లి సిద్ధార్థ, జియోనన్ సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, రవీంద్రనాథ్, ఎంఈఓ మనోహర్, మందారం నరసింహులు గౌడ్, డెంటిస్ట్ నరేందర్ కృష్ణ, శ్రీశైలం, రామచంద్రయ్య, గంట్లవెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపి**



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని కావున తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజల పై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చొరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు

# జెడ్పీపీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ బాబు కు ఘనంగా సన్మానం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా, 14వ వార్డ్ అంబేద్కర్ నగర్‌లోని జెడ్పీపీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ బాబు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా ఈ రోజు ఘనంగా సన్మానం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ చైర్‌పర్సన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ప్రత్యేకంగా హాజరై సన్మానం చేశారు. 14వ వార్డు తరఫున నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు పాఠశాల ఉపాధ్యాయులు టి. జ్యోతి, జె. వాణి ఎ అరుణ జ్యోతి వి సంతోష్ కుమార్ ను కూడా అభినందించారు ఈ కార్యక్రమంలో గన్ను కార్తిక్, వేణు గౌడ్, భాగ్యలక్ష్మి, బింగి విజయ, సుజాత, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ స్వీట్స్ చాక్లెట్లు పంచి సంతోషాన్ని పంచుకున్నారు జీవన్ గ్రీన్ హెూప్ సొసైటీ తరఫున ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థుల అభ్యాసానికి ఉపాధ్యాయులు అందించే సేవ అపారమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్



**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని :** తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్ ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ నియమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేశ్ తదితరులు పాల్గొన్నారు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో కమిటీలు వేసి కార్యకర్తల్ని నియమించి బిసి ప్రజా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని ముఖ్యంగా మహిళలకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుద్ది అని ఆయన అన్నారు.

## త్వరలో అందుబాటులోకి 100 పడకల ఆసుపత్రి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభం**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు, రోగులు, రోగుల బంధువులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. హాస్పిటల్ కి ప్రతిరోజూ వస్తున్న ఒపీలు, రెఫరల్ కేసులు, ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతి వివరాలు తదితర వాటిపై హాస్పిటల్ సూపరిం టెండెంట్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదుపాయాల కల్పనకై 5.31 కోట్లు మంజూరికై ప్రతిపాదనలు పంపామని తెలిపారు. త్వరలో 100 పడకల ఆసుపత్రినీ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, తహశీల్దార్ నాగయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ విష్ణు వర్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ఖదీర్, సర్వర్ పాషా, మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన మహిళా నాయకురాలు చెరుకూరి మౌనిక యాదవ్



**సామాన్యుడి అస్త్రం జనగామ:** స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ఈ తెలంగాణ గడ్డమీద ఎన్నో ఉద్యమాలు పురుడు పోసుకున్నాయి అవి భూమి కోసమే కావచ్చు, భుక్తి కోసమే కావచ్చు, విముక్తి కోసమే కావచ్చు మరియు రాష్ట్ర సాధన కోసమే కావచ్చు. వచ్చిన ప్రతి ఉద్యమం ఈ గడ్డమీద విరజిల్లడంలో మెజార్టీ జనాభా కలిగిన బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ ప్రజలదే ముఖ్య పాత్ర, అయినప్పటికీ మన జాతుల జీవన ప్రమాణాలు ఇప్పటికీ మెరుగుపడలేదు, దానికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ అతి ప్రాముఖ్యమైన విషయం రాజకీయంగా మన బిడ్డలకు అవకాశాలు దక్కకపోవడం, అందుకు నిదర్శనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కావచ్చు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కావచ్చు ఇప్పటివరకు ఒక్క బీసీ ముఖ్యమంత్రి కూడా కాకపోవడమే. ఇప్పటివరకు రాజకీయంగా ముందున్న వర్గాల వాళ్లే అన్ని రంగాలలో ముందున్నారు. మనం ఇంకెన్ని సంవత్సరాలు ఈ పార్టీలకు ఊడిగం చేసిన మన బతుకులు ఇట్లానే ఉంటాయని గమనించి, తెలంగాణ ప్రజల ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న మెజారిటీ ప్రజలైన మన బీసీ వర్గాలకు అధికారం దక్కాలి అనే సదుద్దేశంతో మన జాతుల మనుగడ కోసం, అధికారం, ఆత్మ గౌరవం, వాటా అనే సరికొత్త నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీని (టీఆర్పీ) స్థాపించడం జరిగింది. పార్టీ స్థాపించిన శుభ సందర్భంలో తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలంగా నమ్ముతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీతో మన బడుగు బలహీన ప్రజలందరికీ ఆత్మగౌరవం అధికారం వాటా అందరికీ దక్కుతాయని కాంక్షిస్తూ, రాజ్యాధికారాన్ని సాధించే దిశలో మల్లన్న అడుగుజాడల్లో నడిచి మన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేయడానికి ఈరోజు తాజ్ కృష్ణ హెూటల్ వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరడం జరిగింది బీసీ బిడ్డగా కోరుకునేది ఒక్కటే మన కోసం మన పార్టీ ఆవిర్భవించింది, పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలిచి రాజ్యాధికార సాధన దిశలో భాగస్వాములు కాగలరని కోరుకుంటున్నాను

## జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అధికారికంగా నిర్వహించిన విశ్వకర్మ జయంతి మహెూత్సవం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విశ్వకర్మ కుల సంఘ నాయకులను ఆహ్వానించగా వారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య హాజరై విశ్వకర్మ భగవాన్ కి పూజలు చేసినారు అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ , జనగామ సిఐ దామోదర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ జిల్లా విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధి రాములు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దోజు గంగాభవాని ఇంకా సంఘం ముఖ్య నాయకులు విశ్వకర్మ భగవానుని పూజలో పాల్గొన్నారు

# బాంచన్ దొర నీ కాల్మొక్తా అన్న మట్టి మనుషులచే బంధూకులు పట్టించిన చరిత్ర తెలంగాణా సాయుధ రైతాంగా పోరాటంది

**సామాన్యుడి అస్త్రం జనగామ :** చరిత్రను వక్రీకరింస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను నిలదీయండి. సిపిఎం జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ పిలుపు వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరులను తలచుకుంటూ సెప్టెంబర్ 1నుండి 17వరకు జిల్లాలో ఉత్సవాల ముగింపు సభ నిర్వహించడం జరిగిందని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరింస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను నిలదీయాండని సిపిఎం జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ పిలుపునిచ్చారు బుధవారం రోజున సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన సిపిఎం జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ ని పట్టణంలోని కళ్లెం కమాన్ వద్ద పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రైల్వే స్టేషన్ నుండి బతుకమ్మ, కోలాటం ఆటలతో మరియు డప్పు కళాకారుల కోలాహలం మధ్య పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రెస్టన్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ జాతీయ కార్యదర్శి ఏం.ఎ. బేబీ ఓపెన్ జీప్ లో ప్రజలకు అభివాదం చేస్తూ సాగారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిధిగా ఏం.ఎ. బేబీ పాల్గొని మాట్లాడుతూ 1871 ప్రాన్స్ లో పారీస్ కమ్యూన్ ఉద్యమంలో కార్మికులు తమ హక్కుల కోసం 70 రోజులపాటు పోరాటం చేస్తే తెలంగాణలో 1946 - 51 వరకు అంటే 5సంవత్సరాలు నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 3వేల గ్రామాలు పాల్గొన్నాయని ఈ సందర్భంగా 10లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో 4వేల కార్యకర్తలు చనిపోయారు. ఈపోరాట ఫలితంగా భూసంస్కరణల చట్టం తెలంగాణలో అమలుకు వచ్చిందన్నారు. 1957లో కేరళలో భూసంస్కరణ చట్టం కోసం ఉద్యమం ముందుకు వచ్చింది. చరిత్రలో పారీస్ కమ్యూన్ కంటే తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం చాలా గొప్పదని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పురుషులతో సమానంగా మహిళలు పాల్గొన్నారు, ఒక వెయ్యి మంది మహిళలు సైన్యంగా ఏర్పడి శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి మనకు అర్థం అవుతుంది. ఈ పోరాట స్ఫూర్తితో దేశంలో దున్నేవానికి భూమి అనే నినాదం ముందుకు వచ్చిందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణలో విమోచన పేరుతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా చూపించే ప్రయత్నం చేస్తుంది. గాడ్సే 6నెలలకు ముందే సావర్కర్ వద్ద ఆశీర్వాదం పొంది గాంధీజీని హత్య చేయడం జరిగింది, దీన్ని కూడా వక్రీకరించిందని చరిత్ర ఎరిగిన సాక్ష్యం అని తెలిపారు. దేశంలో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. 1947లో బ్రిటిష్ నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో నెహ్రూ ప్రభుత్వం తెలంగాణలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చూస్తున్న సందర్భంలో పటేల్ ఆధ్వర్యంలో రజాకార్ సైన్యాలు తెలంగాణలో ప్రవేశించి ప్రజలను అణిచివేయాలని చూసిందన్నారు. మోడీ పార్లమెంట్ లో మైనింగ్ చట్టాలు అంబానికి, ఆదానికి అనుకూలంగా చేస్తూ గనులను కట్టబెడుతున్నారు. మోడీ, అమితాషా, మోహన్ భగవత్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025 చివరిలో మరియు 2026 మొదట్లో బీహార్, తమిళనాడు, బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో ఎన్నికలు రాబోతున్నాయని దేశంలో సిపిఎం, సీపీఐ, సిపిఐఎం ఎల్ మాత్రమే 4లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. ఈ పోరాటాలకు మద్దతుగా మహాకూటమి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇండియాపై అధిక పన్నులు వేస్తున్న మోడీ మాత్రం బెల్లం కొట్టిన రాయిలా ఉన్నారని హెద్దెవా చేశారు. ఇజ్రాయిల్ దేశం అమెరికా అండతో పాలస్తీనాలో ఏ నేరం చేయని పసిపిల్లపై మారణహోమం చేస్తుందని తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో తెలంగాణ ప్రాంతం కీలక భూమిక పోషించిందని ఈ నేపథ్యంలో సాయుధ పోరాటాల వారోత్సవాల్లో భాగంగా పోరాట యోధులను స్మరించుకున్నారు. ఈ ప్రాంత ప్రజలు బానిసత్వం, వెట్టి చాకిరి విముక్తి కోసం, బాంచన్ దొర నీ కాల్మొక్తా అన్న బడుగు జనంచే బంధూకులు పట్టించి నిజాం నవాబు నిరాంకుశ పాలన నుండి విముక్తి కల్పించిన గడ్డ తెలంగాణ అని అన్నారు. నాలుగు లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి జాగిర్దారుల, భూస్వాముల, జమీందారుల దోపిడిని అరికట్టిన చరిత్ర కమ్యూనిస్టులది అని అన్నారు. అమరుల పోరాట స్ఫూర్తిని యువత పునికిపుచ్చుకొని రూపాంతరం చెందిన దోపిడీకి వ్యతిరేకంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే అమరుల వారసులుగా ప్రకటించుకునే హక్కు కూడా ఎర్రజెండా కార్యకర్తలకే ఉందని అన్నారు. నేడు చరిత్రను వక్రీకరిస్తూ, రజాకార్లకు తొత్తులుగా వ్యవహరించిన నేతలు విలీనం, విముక్తి, విమోచనమని గందరగోల పరిస్థితిలకు ప్రజలను నెట్టివేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు 4వేల మందిని పొట్టన పెట్టుకున్న చరిత్ర నైజాం సర్కారుది అని అన్నారు. ఆలేరు ప్రాంతంలో ఆనాటి నైజాం నవాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ కామ్రేడ్ ఏ.సి.రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో జరగుతున్న సందర్భంలో పట్టణంలో ఆనాటి రైల్వే గేటు ప్రాంతంలో రజాకర్ సైన్యం దాడిలో రొండ్ల పుల్లయ్య, పుసలోజు వీరయ్య, ఎలగందుల లక్ష్మీ నర్సయ్య, బిర్రు నారాయణ, నూతి నర్సయ్య, చిన్నం సాయిలు అమరులు




అయినారు, ఈ సందర్భంగా జరిగిన కాల్పులలో ఎ.సి.రెడ్డి గారి తొడ నుండి బుల్లెట్ దూసుకెళ్లిన, ఆయన పోరాటం ఆపలేదు, ఆయన నిరంతరము ప్రజా సమస్యలపై పనిచేసి, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పని చేశారని, తదనంతరం జనగాం ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. ఈనాడు పాలక పక్షాలు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంను హిందూ, ముస్లింల పోరాటంగా వక్రీకరిస్తున్నారు అని, దాన్ని కమ్యునిస్టు కార్యకర్తలు తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి విట్టల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బూడిది గోపి, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, రాపర్తి సోమన్న, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, బిట్ల గణేష్, భూక్యా చందు, మునిగేల రమేష్, కొడెపాక రమేష్, బెల్లంకొండ వెంకటేష్, మహమ్మద్ అజారోద్దీన్, చిట్యాల సోమన్న, మహమ్మద్ షబానా, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, బొడ్డు కరుణాకర్, మాచర్ల సారయ్య, సాధం రమేష్, ఇంటి వెంకట్ రెడ్డి, గుండెబోయిన రాజు, పాండ్యాల ఆంజనేయులు, ప్రజ్ఞాపురం నర్సింహులు, తూటి దేవదానం, ధర్మబిక్షం, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, బోట్ల శ్రావణ్, మంగ బీరయ్య, కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, పందిల్ల కల్యాణి, పాముకుంట్ల చందు, పాము శ్రీకాంత్, బూడిది ప్రశాంత్, పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ దస్తగీర్, గురిజాల లక్ష్మీర్సింహా రెడ్డి, పంపర మల్లేశం, రామావత్ మీట్య, ఆఫీస్ కార్యదర్శి సౌందర్య, ప్రజాసంఘాల నాయకులు పొదల లవ కుమార్, దాసగాని, సుమ, అజ్మీర సురేష్, దూసరి నాగరాజు, మోకు విప్లవ్, మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మాదార్, బాసూపాక విష్ణు, గుండెల్లి రాజు దండబోయిన సికెందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటంతో విజయం

-మొదటిపేజీ తరువాయి

కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గత ప్రభుత్వం ధరణితో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితోనే నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టామన్నారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్గా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలియజేశారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం, రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. భూమి కోసం, బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వీర వనితలు పోరాటంలో ముందు నడిచారు. దేశంలో తెలంగాణ మహిళలు ఉన్నతంగా నిలిచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో 6 నెలల్లో రూ.15.50 లక్షల లాభాలు ఆర్జించారు. అవకాశం వస్తే ఏదైనా



సాధిస్తామని మహిళలు నిరూపించారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణ. నిజాం నియంతృత్వ పాలనపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం నేడు మనం అనుభవిస్తోన్న ప్రజాస్వామ్యం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని రేవంత్ రెడ్డి కొనియాడారు. ఆహార ధాన్యాల కొరత నుంచి ధాన్యాల సమృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ సొంతం. రుణమాఫీ చేశాం. రైతుల కోసం తెస్తున్న పథకాలు వారిని రాజును చేస్తున్నారు. రాష్ట్రంలో 25.31 లక్షల 20 వేల 600 కోట్ల మేర రుణమాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ చేశాం. లక్షా 4 వేల కోట్లు రైతు ప్రయోజనాల కోసం ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం మాది. రైతుల నుంచి చివరి గింజ ధాన్యం కొని 48 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. 24 గంటలు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తితో దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఈ ఏడాది 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యంతో అగ్రస్థానంలో నిలిచాం. నియామకాలలో రికార్డుతక్కువ సమయంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా నిరుద్యోగ యువకులకు అందించాం. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఆర్థిక సహాయాన్ని అందించా. తరువాత ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులకు మరో లక్ష రూపాయలు ఇచ్చాం. ఇప్పటివరకూ 10 మంది అఖిల భారత సర్వీసులకు ఎంపిక కావడం గర్వకారణం. తెలంగాణ యువత ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి సర్వీసులకు ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతున్నారుగత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి చట్టంతో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైపోయింది. మా ప్రభుత్వం వచ్చాక, భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో మాత్రమే పేదలకు సన్నబియ్యం ఇచ్చే కార్యక్రమం అమలులో ఉంది. కృష్ణా, గోదావరి నదీ జలాలపై రాజీ పడేది లేదు. న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. 904 టీఎంసీల నీటి హక్కులను సాధించేందుకు ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించి, కృష్ణా నదీ జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాము. ఎస్ఎల్బీసీ టన్నెల్ (రాఃఅ) పూర్తిచేసి, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా, వెనకడుగు వేయం. ఈ డిసెంబర్ 9 నాటికి అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్వే ఆఫ్ వరల్డ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. 2047 నాటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావడంతో పాటు కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. మూసీ నదీ పక్కన నివసించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించి, వారికి ఉపాది అవకాశాలు అందించేందుకు చర్యలు చేపడతాం. అలాగే, పర్యాటకులను ఆకర్షించే విధంగా మూసీ నదిని రూపుదిద్దుతాం అన్నారు.

## స్థానిక ఎన్నికల కోసం జంబో కమిటీలు

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర పీసీసీ పదవులపై దృష్టి సారించింది. డీసీసీని బలోపేతం చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రణాళిక ప్రకారంగా ఆచితూచి అడుగులు వేస్తుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దాదాపుగా రెండేళ్ల దగ్గర పడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు పార్టీ పదవులు నామినేషన్లపై పోస్టుల భర్తీపై పెద్దగా దృష్టి సారించలేదు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు క్షేత్రస్థాయిలో కష్టపడిన నేతలు కార్యకర్తలకు పదవులు దక్కకపోవడంతో వారిలో కొంత నిరుత్సాహం దాపురించింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే కొందరికి నామినేషన్ పోస్టులు దక్కగా మిగతావారు కొంత నారా జ్గా ఉన్నారు. అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ను సభలు సమావేశాల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని వారిలో కొంత ఉత్సా హం నింపుతూ వచ్చారు. అప్పటినుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు నామినేషన్ల పదవులు పార్టీపదలో కోసం కళ్లలో ఒత్తులు వేసుకుని మరి ఎదురుచూస్తున్నారు.

## పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ఉస్మానియా కాకతీయ, యూనివర్సిటీలు:గతంలో తెలంగాణ విద్యలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు కీలక పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అన్నారు. ఓపెన్ మార్కెట్ కారణంగా అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగడం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్న రేవంత్ రెడ్డి అందుకు కావాల్సిన సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమూల మార్పులు రావాలి:తెలంగాణలో 11 వేల ప్రైవేట్ పాఠశాలలుంటే అందులో 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, కానీ 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 18 లక్షల మంది మాత్రమే చదువుతున్నారని సీఎం అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యలో 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు రావాలని, విద్య విషయంలో సమాజానికి మేలు జరుగుతుందంటే రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకోవడానికైనా తాను సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

**విద్యపై రుణాలకు ఎఫ్ఆర్బీఎం పరిధి:**

పాఠశాల విద్యలో లోపాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యపై తీసుకునే రుణాలను ఎఫ్ఆర్బీఎం ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్, పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. ఎఫ్?ఆర్?బీఎం అనేది భారతదేశంలో ఆర్థిక క్రమశిక్షణను, బాధ్యతాయుతమైన బడ్జెట్ నిర్వహణను ప్రోత్సహించడానికి రూపొందించారు. దీని ప్రకారం రాష్ట్ర ఆదాయం, అప్పులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఎఫ్?ఆర్?బీఎం పరిధిని విధిస్తుంది. ఈ సమీక్షా సమావేశంలో విద్యా కమిషన్? ఛైర్మన్? ఆకునూరి మురళి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, ఆచార్య కోదండరాం, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, టీచర్? ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, విద్యావేత్తలు, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్?లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

-మొదటిపేజీ తరువాయి

గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు.

**కేసీఆర్ సీఎం అయ్యేదాకా తెలంగాణ రైతులు కన్నీళ్లనే తప్ప సాగునీళ్లను చూడలేరు**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు సాగు, తాగు నీటికి గోస లేకుండా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కే అంటే కాలువలు, సీ అంటే చెరువులు, ఆర్ అంటే రిజర్వాయర్లుగానే తెలంగాణలోని ప్రతి బిడ్డ కేసీఆర్ని గుర్తుపెట్టుకుంటుందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేదాకా తెలంగాణ రైతులు కన్నీళ్లనే తప్ప సాగునీళ్లను చూడలేరని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుడు రాకేష్ రెడ్డి రూపొందించిన కాళేశ్వరం డాక్యుమెంటరీని తెలంగాణభవన్‌లో ఆవిష్కరించిన కేటీఆర్.. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కామధేనువు, కల్పతరువు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. రూ.1100 కోట్లతో కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేటకు నీళ్లు తీసుకొచ్చే ప్రాజెక్టుకు గతంలోనే కేసీఆర్ శ్రీకారం చుట్టారని చెప్పారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు మూటలు పంపేందుకు సీఎం రేవంత్ ఇప్పుడు ఆ ప్రాజెక్టు అంచనాలను ఏడు రెట్లు పెంచి రూ.7,400 కోట్లకు పెంచారని ఆరోపించారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'తెలంగాణకు కరువొచ్చినా నీటి గోస లేకుండా చేసే ప్రాజెక్టు కాళేశ్వరం. 85 పిల్లర్లలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోయిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి లక్ష కోట్ల కుంభకోణం అంటే ఆయనకు పిల్లనిచ్చిన మామ మాత్రం అదేంలేదని కొట్టి పారేసిండు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకైన ఖర్చు రూ.93,769 కోట్లు. అందులో మేడిగడ్డ బరాజ్‌కు భూసేకరణతో కలుపుకుని అయిన ఖర్చు రూ.4 వేల కోట్లు. సిమెంట్ నిర్మాణానికి రూ.1,500 కోట్లు మాత్రమే ఖర్చయింది. ఏడవ బ్లాక్‌లో కుంగిన రెండు పిల్లర్లను పునరుద్ధరించడానికి అయ్యే ఖర్చు రూ.300 కోట్లు. బరాజ్‌ను నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థనే తన పైసలతో పునర్నిర్మిస్తాం అంటుంది. ఇక ఇందులో ప్రజాధనం ఎక్కడ వృథా అయ్యింది..?' అని ప్రశ్నించారు. 'కమిషన్ పేరుతో మూడు కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసి కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయింది రేవంత్ ప్రభుత్వం. మేడిగడ్డకు రిపేర్లు ఎందుకు చేయడం లేదని అక్బరుద్దీన్ ఓవైసీ అసెంబ్లీలో అడిగితే ప్రభుత్వం సమాధానం చెప్పలేదు. కాళేశ్వరం కూలిపోతే హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు ఎలా తెస్తారని ఓవైసీ అడిగితే ముఖ్యమంత్రి గుడ్లు తేలేసిండు. తెలంగాణ తలరాత మార్చిన కేసీఆర్ పనితనాన్ని ప్రపంచం ముందు ఘనంగా చెప్పుకోవడంలో పార్టీగా విఫలమయ్యాం. స్వాతంత్రానికి పూర్వం పోలవరం ఆలోచన మొదలైంది. 1940లో పోలవరం ప్రాజెక్టు కట్టాలని అనుకుంటే.. 80లో శంకుస్థాపన జరిగింది. 2004లో డిజైన్లు గీశారు. 2014లో పనులు మొదలయ్యాయి. కానీ ఇప్పటికీ ఇంకా ఆ ప్రాజెక్టు పూర్తికాలేదు. అదే కాళేశ్వరం ప్రాజెక్టుకు 2016లో శంకుస్థాపన చేసి కేవలం ఆరు సంవత్సరాల్లోనే కేసీఆర్ దాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును స్వల్పకాలంలో నిర్మించిన కేసీఆర్ పనితనానికి, ఇతర ముఖ్యమంత్రుల పనితనానికి ఇంతకుమించిన ఉదాహరణ ఉండదు' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. పోచంపాడు ప్రాజెక్టు కింద ఉన్న ఆర్మూరు నియోజకవర్గంలోని చివరి మడికే నీళ్లు రాకపోయేవి. సముద్రమట్టానికి 110-120 మీటర్ల ఎత్తులో కృష్ణానది ప్రవహిస్తే, గోదావరి 80 నుంచి 100 మీటర్ల ఎత్తు నుంచి ప్రవహిస్తుంది. సముద్రమట్టానికి 80 మీటర్ల ఎత్తులో ఉన్న గోదావరి నదిని మేడిగడ్డ దగ్గర ఒడిసిపట్టి సముద్రమట్టానికి 535 మీటర్ల ఎత్తులో ఉన్న హైదరాబాద్‌కు తీసుకొచ్చిన బృహత్తర ప్రాజెక్టు కాళేశ్వరం. 15 గొలుసుకట్టు రిజర్వాయర్లు,19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌస్‌లు, వందల కిలోమీటర్ల సొరంగ మార్గాలు, వేల కిలోమీటర్ల ప్రవాహ కాలువల సమాహారమే కాళేశ్వరం. హైదరాబాద్ నెత్తి మీద ఉన్న నీటి కుండ కొండపోచమ్మ సాగర్‌తో ఇంకో 50 ఏళ్ల వరకు నగరానికి తాగునీటి కొరత రాదు.



## రూ.100 కోట్ల క్లబ్బులో చేరిన మిరాయ్

హను-మాన్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న తేజ సజ్జ 'మిరాయ్' మూవీతో మరో బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. తేజ ప్రధాన పాత్రలో నటించిన మిరామ్ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. రితికా నాయక్ హీరోయిన్‌గా యాక్ట్ చేయగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్‌నిర్మించిన ఈ మూవీకి హరి గౌర సంగీతం అందించాడు. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. మిరాయ్ రూ.100 కోట్లు కొల్లగొట్టిందంటూ పోస్టర్ రిలీజ్ చేసింది. టికెట్ రేట్లు పెంచకుండానే మిరాయ్ ఈ రేంజ్‌లో వసూళ్లు రాబట్టడం విశేషం! గొప్ప మనసుతో సినిమాకు బ్రహ్మరథం పట్టిన ప్రేక్షకులకు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు మనోజ్ కృతజ్ఞతలు తెలిపాడు. ఇది మంచి సినిమా సాధించిన విజయం అని అభివర్ణించాడు.



## హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనికి బాలీవుడ్ బంపర్ ఆఫర్.. రూ.530 కోట్లతో భారీ డీల్!

హాలీవుడ్ స్టార్ నటి సిడ్నీ స్వీనీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇండియాకు చెందిన ఒక అగ్ర నిర్మాణ సంస్థ భారతీయ చిత్రంలో నటించడానికి ఆమెకు ఏకంగా రూ.530 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే భారత సినీ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలవనుంది. ఈ సినిమాలో సిడ్నీ ఒక యువ అమెరికన్ స్టార్ పాత్రలో కనిపించనుందని ఆమె ఒక భారతీయ సెలబ్రిటీతో ప్రేమలో పడుతుందని కథనం చెబుతోంది. సినిమా షూటింగ్ 2026 ప్రారంభంలో న్యూయార్క్, పారిస్, లండన్, దుబాయ్‌లతో సహా పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు సిడ్నీ మొదట ఆశ్చర్యపోయినా ప్రాజెక్ట్ ఆమెకు ఆసక్తికరంగా ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. అయితే, ఈ వార్తలపై సిడ్నీ స్వీనీ లేదా ఆ నిర్మాణ సంస్థ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. కాబట్టి, ఇది కేవలం ఊహాగానాలేనా లేక నిజంగానే ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుందా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

## హెచ్‌సీఏ అక్రమాలపై విచారణ కమిటీ వేయండి

2005 నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న అవినీతి, అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ఉన్నతస్థాయి విచారణ కమిటీ వేయాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)ని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. గత 90 ఏండ్లుగా తెలంగాణ జిల్లాల క్రికెటర్లకు తీరని అన్యాయం జరుగుతోందని, గ్రామీణ క్రికెటర్లకు అవకాశాలు కల్పించేందుకు జిల్లాలకు 300 క్రికెట్ క్లబ్‌లకు సభ్యత్వం ఇచ్చేలా హెచ్‌సీఏను ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియాకు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ఓ లేఖను ఈమెయిల్ చేశారు. '2005 నుంచి హెచ్‌సీఏలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణకు ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపించాలి. తెలంగాణలో 31 గ్రామీణ జిల్లాలకు కలిపి 300 క్లబ్‌లకు సభ్యత్వం ఇచ్చేలా హెచ్‌సీఏను ఆదేశించాలి. బీసీసీఐ అందించే నిధుల్లో 50 శాతం గ్రామీణ క్రికెట్ అభివద్ధికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. బీసీసీఐ దేశవాళీ టోర్నమెంట్లలో గ్రామీణ క్రికెటర్లు పోటీపడేలా టీడీసీఏకు సహకారం అందించాలి. అవినీతి, అక్రమాలకు



పాల్పడిన హెచ్‌సీఏ ఆఫీస్‌బేరర్లపై జీవితకాల నిషేధం విధించేలా కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని' బీసీసీఐ కార్యదర్శిని అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి లేఖలో కోరారు.

## హ్యాండ్‌షేక్ వివాదం.. పాక్‌కు గట్టి షాక్ ఇచ్చిన ఐసీసీ

ఆసియా కప్‌లో పాకిస్తాన్ ప్లేయర్లకు భారత ఆటగాళ్లు షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడం వివాదంగా మారింది. పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా భారత క్రికెటర్లు కరచాలనం చేయలేదు. అయితే, టీమిండియా క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిందని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) నానా రాద్ధాంతం చేస్తోంది. ఈ విషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. టాస్ సమయంలో సూర్యతో కరచాలనం చేయొద్దని పాక్ కెప్టెన్ సల్మాన్ అఘాకు మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ చెప్పాడని, అతన్ని ఆసియా కప్ నుంచి తొలగించాలని ఫిర్యాదు చేసింది. అయితే, పాక్‌ను ఫిర్యాదును ఐసీసీ పట్టించుకోలేదు. పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న డిమాండ్‌ను తిరస్కరించింది. హ్యాండ్‌షేక్ వివాదంలో పైక్రాఫ్ట్ పాత్ర లేదని ఐసీసీ స్పష్టం చేసింది. ఆసియన్ క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) అధికారులు ఇచ్చిన సమాచారాన్నే పైక్రాఫ్ట్..సల్మాన్ అఘాకు తెలియజేశాడని చెప్పింది. పైక్రాఫ్ట్‌ను తొలగించకపోతే బుధవారం యూఏఈతో జరిగే మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని పీసీబీ బెదిరించింది. ఐసీసీ ఇచ్చిన షాక్‌తో పాక్‌కు వెనక్కి తగ్గడం తప్ప మరో మార్గం లేదు. బాయ్‌కాట్ చేస్తే పీసీబీకి భారీ నష్టం తప్పదని సంబంధిత వర్గాలే చెబుతున్నాయి. 'ఆసియా కప్ నుంచి పాక్



వైదొలిగే చాన్స్ లేదు. జై షా నేతృత్వంలోని ఐసీసీ మాపై భారీ ఆంక్షలు విధిస్తుంది. అది మా బోర్డు భరించలేదు. మా ఆర్థిక పరిస్థితి అంతగా బాగా లేదు.'అని పీసీబీ వర్గాలు పేర్కొన్నాయి.ఏసీసీ వార్షిక ఆదాయం నుంచి పాక్ 15 శాతం పొందుతుంది. ఆ మొత్తం దాదాపు రూ.140 కోట్లు. ఆసియా కప్ నుంచి తప్పుకంటే ఆ మొత్తాన్ని పాక్ కోల్పోనుంది. కాబట్టి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పీసీబీ రూ.140 కోట్లను కోల్పోవడానికి సిద్ధంగా లేదు.

## స్పోర్ట్స్

### టాప్‌లోకి మంధాన ఐసిసి వన్డే ర్యాంకింగ్స్ విడుదల



భారత మహిళలజట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లోనూ తన టాప్ ర్యాంక్‌ను తిరిగి నిలబెట్టుకుంది. ఐసిసి విడుదల చేసిన వన్డే బ్యాటర్ల జాబితాలో మంధాన మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం కానున్న మహిళా వన్డే వరల్డ్‌కప్‌కు ముందు భారత క్రికెట్ స్టార్ స్మృతి మంధాన టాప్‌లో నిలిచింది. ఇంగ్లండ్‌కు చెందిన నెట్ స్కివర్‌ను అధిగమించి ఈ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. దీనితో నెట్ సివర్ రెండో స్థానంలో నిలిచింది. టాప్ 10లో మరే భారత బ్యాటర్ చోటు సంపాదించలేకపోయారు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో 58 పరుగులు చేయగా, ఆమెకు 7 రేటింగ్ పాయింట్స్ లభించాయి. దీంతో మందాన నెట్ స్కివర్ కంటే 4 పాయింట్లు ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే ఇదివరకు 2019లో కూడా మందాన వన్డే క్రికెట్‌లో వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచింది. ప్రీతిక రావల్ ర్యాంకులు మెరుగయ్యాయి. మహిళా వన్డే బౌలర్ల ర్యాంకింగ్‌లో దీప్తి శర్మ ఆమె 3 స్థానాలు పడిపోయి 7వ స్థానంలో నిలిచింది. ఆల్‌రౌండర్ ర్యాంకింగ్‌లో దీప్తి శర్మ నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.